Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్య సేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

గురువారం THURSDAY || 15.01.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 140 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah






## దేశ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

# ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** దేశ ప్రజలకు ఇవాళ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ . దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు స్థానిక సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం పంటల పండుగను జరుపుకుంటారు. మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశం చడాన్ని మకర సంక్రమణం అంటారు. దీన్ని అత్యంత పుణ్యకాలంగా భావిస్తారు. పవిత్రమైన సంక్రాతి పర్వదినాన్ని దేశ ప్రజలు వివిధ ప్రాంతాల్లో తమ స్థానిక సంప్రదాయాల ప్రకారం జరుపుకుంటారని, ప్రజలకు సంతోషాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ సంక్రాంతి గ్రీటింగ్స్ చెప్పారు. మంగళకరమైన ఉత్తరాయణం సందర్భంగా హృదయపూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ సంతోషకర సంబరాలు బంధాలను మరింత బలోపేతం చేయాలని, సుఖసంపదలను ఇవ్వాలని, పాజిటివ్ దృక్పథాన్ని నింపాలని తెలిపారు. అస్సాంతో పాటు ఈశాన్య రా(ష్ట్రాల్లో ఇవాళ మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా కూడా ఆయన గ్రీటింగ్స్ తెలిపారు.



## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన

# ప్రధాని నరేంద్ర మోదీ

- కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- ప్రపంచవ్యాప్తంగా తమిళులకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ

**న్యూఢిల్లీ, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకంతయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర రైతులను, తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించారు. పొంగల్ పండుగ తమిళుల గొప్ప సంప్రదా యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రియమైన భారతీయులారా, వణక్కం. పొంగల్ సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## సెలవు

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'సూర్య సేన తెలుగు దినపత్రిక' సంక్రాంతి శుభాకాంక్షలు. సంక్రాంతి సందర్భంగా గురువారం మా కార్యాలయాలకు సెలవు. కావున 'సూర్య సేన' శుక్రవారం, శనివారం 16,17 తేదీలలో వెలువడదు.

పునర్దర్శనం ఆదివారం

–సూర్య సేన తెలుగు దినపత్రిక కార్యాలయం హైదరాబాద్

## రాజ్యసభకు దిగ్విజయ్ సింగ్

# గుడ్‌బై !

**భోపాల్ జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోనున్నట్లు తెలుస్తున్నది. షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజి క న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నాచేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

# తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 15 (సూర్య సేన):** తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 'భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అంతా ఆనందంగా జరుపుకోవాలి. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ ప్రతి కుటుంబానికి



చేరాలనేది మా సంకల్పం అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ సాకారం చేసేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు.



## మహబూబ్‌నగర్, నల్గొండలు

# వెనకబడిన జిల్లాలు

### ఇప్పడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
### జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం

**మహబూబ్‌నగర్, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.

## కొలంబియా గ్లోబల్ బిజినెస్ స్కూల్ నుంచి

# కేటీఆర్ కు మరో గ్లోబల్ ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం దక్కింది. అమెరికాలోని న్యూయార్క్‌లోని ప్రతిష్ఠాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్ లో ఏప్రిల్ 4న జరిగే 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ లో ప్రసంగించాలని ఆయనకు ఆహ్వానం అందింది. ఈ సదస్సును సౌత్ ఏషియన్ బిజినెస్ అసోసియేషన్ విద్యార్థి విభాగం నిర్వహిస్తోంది. గత 21 ఏళ్లుగా న్యూయార్క్‌లో జరుగుతున్న ఈ కాన్ఫరెన్స్ ప్రపంచం లోనే భారతదేశ వ్యాపారం, ఆవిష్కరణలు, విధానాలు, సుస్థిర అభివృద్ధి, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై మేధోమధనం జరిగే అత్యున్నత వేదికల్లో ఒకటి. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రవాస భారతీయులు కలిసి గ్లోబల్ ఎకానమీలో భారత్ పాత్రను చర్చించే ప్రతిష్ఠాత్మక ఈవెంట్ ఇది.కేటీఆర్ మంత్రిగా చేసిన కృషి, తెలంగాణను ప్రపంచ పటంలో సమున్నత స్థాయికి తీసుకెళ్లిన విజన్, సాంకేతికత, పాలన, ఆర్థిక వృద్ధిపై ఆయనకున్న లోతైన అవగాహన కారణంగానే ఈ ఆహ్వానం వచ్చినట్టు సమాచారం. కేటీఆర్‌ను విశిష్ట వక్తగా పిలవడం తమకు గౌరవంగా భావిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



## తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు


# కిడ్నాప్ చేశారన్న కేటీఆర్


### రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
### ఇదేనా మీ ‹మొహబ్బత్ కీ దుకాన్‹ అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
### మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
### బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత

**హైదరాబాద్, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటు గా స్పందించారు.రాహుల్ గాంధీగా రూ..మీరు నడుపుతున్న మొహ బ్బత్ కీ దుకాన్ తెలంగాణ శాఖ,పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమని స్తున్నారని ఆశిస్తున్నాః అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించా రు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసు లు ముగ్గురు జర్నలిస్టుల ను అపహరించారని, ఒకరి ఇంటి తలుపు లు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు.

# మహాజాతరకు సకల ఏర్పాట్లు..

**ములుగు జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లో ఈనెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా ఏర్పాట్లు చేపడుతున్నామని మం త్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధనసరి సీతక్క తె లిపారు. మేడారం జాతర నిర్వహణపై హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఈసారి జరగబోయే మేడారం మహాజాతరకు సుమారు 3 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి కుంభమేళాను మించి సమ్మక్క-సారలమ్మల మహాజాతరను నిర్వహించాలని సూచించారు.








## కేసీఆర్ ట్రాప్ లో

# రేవంత్

**హైదరాబాద్, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ట్రాప్ లో పడుతున్నట్లే కనిపిస్తుం ది. కేసీఆర్ పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత వరస గా జరి గిన పరిణామాలు చూస్తుంటే కేసీఆర్ మరోసారి విసురుతున్న సెంటిమెంట్ వలలో రేవంత్ రెడ్డి చిక్కుకుంటున్నట్లే కనిపిస్తుంది. తెలంగాణ ఎన్నికలు మరో మూడేళ్ల ముందుగానే జలవివాదాలు ఒక రకంగా అధికార పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని చెప్పాలి. కేసీఆర్ ఓటమి పాల యిన తర్వాత ప్రధానంగా నీటి విషయంలోనూ అందులోనూ పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయ ంలోసెం టిమెంట్ లేపి కాంగ్రెస్‌ను డ్యామేజీ చేయాలని చూస్తు న్నారు. అందులో భాగంగానే కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయలేదని ప్రస్తావిస్తూనే ఇరు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణా నీటి పంపకాల తేనెతుట్టెను కదిపారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వేసిన ట్రాప్ లో చిక్కుకున్నా రు. కేసీఆర్ తాము పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపైమహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండలలో భారీ బహి రంగ సభలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

# డాక్టర్. ఏ.ఎస్.రావు పరీక్షల్లో జయ విద్యార్థుల ప్రభంజనం




**సూర్యాపేట టౌన్, జనవరి 14 (సూర్య సేన) :** ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏ. ఎస్.రావు 35 వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష యందు జయ ఒలంపియాడ్ స్కూలు విద్యార్థులు 9, 10వ తరగతి కేటగిరీలలో మొదటి ర్యాంకు సాధించడంతోపాటు మొత్తం 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. డిసెంబర్ 2025, 28న నిర్వహించిన ఈ పరీక్షల్లో పదవ తరగతి నుండి వి వైష్ణవి 100% సాధించి రెండు తెలుగు రాష్ట్రాల నుండి మొదటి ర్యాంకు, 9వ తరగతి లో100% మొదటి ర్యాంకు సాధించారు. 9 వ తరగతిలో 21 ర్యాంకులు ప్రకటించగా అందులో 6 గురు జయ స్కూల్ విద్యార్థులు 10వ తరగతిలో 20 ర్యాంకుల ప్రకటించగా 8 మంది జయ స్కూల్ విద్యార్థులు సాధించడం జరిగింది. 9వ తరగతి నుండి వై .వీక్షణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్,
వి. జయసూర్య స్టేట్ 9వ ర్యాంక్, బొల్లం సాయి చరణ్ స్టేట్ 12వ ర్యాంక్, పి వైశాలి స్టేట్ 12వ ర్యాంక్, ఏ .లిఖిత రేణు స్టేట్ 17 ర్యాంక్, వి గౌతమ్ స్టేట్ 19వ ర్యాంక్ సాధించగా పదవ తరగతి నుండి వి.వైష్ణవి స్టేట్ ఒకటవ ర్యాంక్ డి.రిత్విక స్టేట్ ఆరో ర్యాంక్, ఆర్. రొమ్యానంద్ స్టేట్ 10 ర్యాంక్, కే.
దేవి ప్రియ స్టేట్ 12వ ర్యాంక్, సిహెచ్.నంద వర్ధన్ రెడ్డి స్టేట్ 14 వ ర్యాంక్, డి శ్రీహర్ష స్టేట్ 15 ర్యాంక్, బి. ప్రసన్న స్టేట్ 17వ ర్యాంక్, ఎం.ఆరాధ్య స్టేట్ 17వ ర్యాంకు సాధించారు. మొత్తం 41 ర్యాంకులలో 14 మంది జయ ఒలంపియాడ్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులను అరెస్టు చేయడం అన్యాయం



**– అక్రమ అరెస్టులను ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్**

**హైదరాబాద్, జనవరి 14 (సూర్య సేన) :** ఎన్టీవీ మీడియాలో ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ఓ ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్ట పోలీసులు ముందస్తు
నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని, కానీ ఆ సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.
తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్ధాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు. జర్నలిజం వృత్తిలో అనేక మంది జర్నలిస్టులు బహుజన వర్గాలకు చెందినవారని, సరైన వేతనాలు లేకపోయినా...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని మామిడి సోమయ్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సిట్ పర్యవేక్షణాధికారి సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు.

# చైనా మాంజా వళ్ళ ఒక వృద్ధురాలు కాలు రెండు భాగాలుగా అయినది..

**– కళ్ళు మూసుకున్న ప్రభుత్వం... భారతీయ జనతా పార్టీ నాయకుడు వీర కరుణారెడ్డి....**

**రంగారెడ్డి, జనవరి 14 (సూర్య సేన) :** సంక్రాంతి అంటే అందరికీ గుర్తుకొచ్చేది హరిదాసు పాటలు గంగిరెద్దు ఆటలు మహిళలు ముగ్గులు పురుషులు పతంగులు ఎంతో సంతోషంతో జరుపుకోవాలని ఒక పండుగ, కానీ ఈ చైనా మాంజా ద్వారా అల్మాస్గూడ గ్రామంలోని దిండు యాదమ్మ (80) సంవత్సరాలు పై ఉన్న వృద్ధురాలు వీధి లో నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు కాలుకుమాంజా దారం చుట్టుకొని దాదాపు కాలుని రెండు వేరు వేరు భాగాలుగా చేసే అంతగా కోసుకోవడంజరిగింది, ప్రస్తుతం స బృంగిహాస్పిటల్ లో చికిత్స పొందుతావుంది,వారి కుటుంబం ఎంతో సంతోషంతో పండుగ జరుపుకోవాలని అనుకునే సందర్భంలో ఇలా హాస్పిటల్లో ఉండడం చాలా విషాదకరం, ఇప్పటికైనా ప్రభుత్వం చైనా మాన్జాలు అమ్ముతున్న వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకొని ఇలాంటి విషాదగాధలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను, అలాగే తల్లిదండ్రులు కూడా విజ్ఞప్తి మీ పిల్లలు పతంగులుఎగర వేయడానికి ఎలాంటి దారాలు (మంజాలు)కొనుగోలు చేస్తున్నారో చూసుకొని బిల్డింగ్ పైన కూడా ఎగరవేయకుండాచూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు కూడా ఉందని మరొకసారి తెలియజేసుకుంటూ అందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను ఇప్పటికైనా మించి పోయింది లేదు కట్టు తిట్ట చర్యలు తీసుకుంటే అమాయకుల ప్రాణాలు బలికాకుండకాపాడుకోవచ్చుఅని భారతీయ జనతా పార్టీ బడంగి పేట అధ్యక్షుడువీర కర్ణ రెడ్డి కోరుతున్నారు.



# బాలాజీ నగర్ లో అంబరాన్నింటిన భోగి సంబరాలు



**సూర్యాపేట టౌన్, జనవరి 14 ( సూర్య సేన) :** సంక్రాంతి పండుగ వేడుకలో భాగంగా మొదటిగా వచ్చే పండుగ భోగి సూర్యాపేట జిల్లా కేంద్రంలో 31 వ వార్డు బాలాజీ నగర్ లో ముశం హరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో భోగి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. పల్లెలు ,పట్నాలు అన్న తేడా లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా తెల్లవారుజామున భోగి మంటలో పాల్గొన్నారు. తమ వీధుల్లో ,గ్రామాల్లో భోగిమంటల కాంతులు వీరజిమ్మాయి.
భోగి మంటల చుట్టూ ఉత్సవంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. దక్షిణయనానికి ధనుర్మాసానికి చివరి రోజు భోగి ఇళ్లల్లోకి భోగభాగ్యాలు ఆహ్వానించే రోజు
ఇది రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరే రోజు రైతులతో పాటు అందరి ముఖాలలో నవ్వులు పూసే రోజు భోగి అంటే తొలినాడు అని ఒక అర్థం ఉంది. నూతన సంవత్సరంలో పండుగలు భోగి తోనే మొదలవుతాయి. ఇంటిముందు భోగి మంట వేస్తే ఇంట్లోని చెడు తొలగించుకున్నట్లు ప్రజలు నమ్ముతారు. ఆ తర్వాత తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ మహిళలు పిల్లలు సందడి చేశారు.
ఈ కార్యక్రమంలో గజ్జల శ్రీనివాస్, రాజబోయిన రవీందర్ ,శ్యామల శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్, వెంకటనారాయణ, సంపేట శ్రీనివాస్ గౌడ్ , బానోత్ సుధీర్ నాయక్ ,గజ్జల అక్షయ్, అమన్ ,శేఖర్ ,గజ్జల కళ్యాణి ,రాజబోయిన సుజాత , కళావతి,శ్యామల అరుణ ,కస్తూరి స్వప్న, బానోత్ సుజాత, సంపేట రేణుక, దివ్య , వనమా సౌమ్య, గజ్జల వైష్ణవి , బానోత్ సాయి ప్రియ, వనమా అభియాన్, సంపేట సహస్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయం......



**మోతే, జనవరి 14 (సూర్య సేన) :** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు అన్నారు. బుధవారంమండల పరిధిలోనిసిరికొండ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని విజయం సాధించిన మహిళలకు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సైదులు మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగలలో సంక్రాంతి పండుగ ఒక్కటి అన్నారు. మహిళలు దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలుగు సంస్కృతి ఉట్టి పట్టేలా సంక్రాంతి సంబరాలను జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాన్ని గౌరవించడం అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలుజంపాల స్వరాజ్యం,వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర పోతయ్య, మండల కమిటీ సభ్యులు బోడ పట్ల హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వినయ్, విద్యార్థి నాయకురాలు మట్టిపల్లి మానస, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కటారి పార్వతమ్మ, కుంటి గొర్ల గంగమ్మ, చిట్యాల పద్మ, జంపాల ఉప్పయ్య, అక్కెనపల్లి నాగమ్మ, బోడ పట్ల సాంబమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి...



**సూర్యాపేట రూరల్, జనవరి 14 (సూర్య సేన) :** చైతన్య వేదిక ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారీ కూడ భక్తల్లాపురం గ్రామం లో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రాజశేఖర్ అన్నారు.ఆయన బుధవారం భక్తుల్లాపురం లో షటిల్ పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ క్రీడలు దేహ ధారుద్యానికే కాదు మానసిక ప్రశాంత కు ఉపయోగపడతాయని ఆయన అన్నారు.యువత ఆట పాటల్లో ముందు ఉండాలని కానీ నేటి యువత మత్తు పానీయాలకు అలవాటు పడి ఉ జ్వల భవిష్యత్తు బుగ్గి పాలు చేసుకుంటున్నారని అన్నారు.అందరూ బాగా కష్టపడి చదువుకొని కుటుంబాలకు, సమాజానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆయన అన్నారు.సంక్రాంతి సందర్భంగా జరుగుతున్న సాంస్కృతిక సంబరాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వాడపల్లి నరసింహరావు,పెన్ పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణ,పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, చైతన్య వేదిక కన్వీనర్ నెమ్మాది వేంకటేశ్వర్లు,నెమ్మాది వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ఉపేందర్,జుట్టుకొండ గణేష్, బుస్సా రామయ్య, క్రాంతి, గోపాల్ దాస్ శ్రీరాములు, నెమ్మాది కృష్ణ, ఇరుగు రమేష్, గంగారపు శ్రీను, బుస్సా శరత్, నీలాల సాయి, మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్



**– జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ టౌన్, జనవరి 14 (సూర్య సేన) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడా ప్రతిభను వెలికి తీసే అవకాశాలు కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ కేంద్రంలో గడియారం సెంటర్లో సీఎం కప్ టార్చ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 17 నుండి సీఎం కప్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు.ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయికి నేటి అథ్లెట్స్ ని తయారు చేయడం సంకల్పంతో ప్రారంభించామని, గ్రామ, మండల, జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిల క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎంఈఓలు పీఈటీలతో కోరారు.ఈ పోటీలలో అందరినీ భాగస్వాములు చేసి మెరుగైన అథ్లెట్స్ ను నల్గొండ జిల్లాకు సిద్ధం చేయాలని కోరారు.
క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్‌ను విస్తృతంగా నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ ఇందులో ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.విజయం, పరాజయం కంటే పాల్గొనడమే ముఖ్యమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు,
సామాజిక బాధ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి రమేష్, ఎస్బిఐ మల్లారెడ్డి,జిల్లా గ్రంథలయ చైర్మన్ హాఫీజా?న్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజ్ సీఈవో గోనా రెడ్డి,అబ్బగోని రమేష్ గౌడ్,గుమ్మల మోహన్ రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మీర్ అక్బర్ అలీ, పి డి లు,పి ఈ టి లు,కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగభాగ్యాల భోగి వేడుకలు



**– నేటి తరం మన సంస్కృతి పండుగలని కాపాడుకోవాలి**

**– రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్**

**సూర్యాపేట, జనవరి 14 (సూర్య సేన) :** నేటి తరం యువత మన సంస్కృతులను, పండుగలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యానగర్ రామ్మూర్తి హాస్పటల్ దగ్గర భోగి పండుగ సందర్భంగా భోగి మంటలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పండుగ ను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారని అన్నారు. భోగి సంక్రాంతి కనుమ సందర్భంగా అందరి ఇళ్లల్లో శుభాలు జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి ఇంట అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే ఏకైక పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి,గుడిపూడి వెంకటరమణ, కందిమల్ల మధుసూదన్, పుట్ట వెంకన్న, బోనగిరి ప్రేమ్ కుమార్, శ్యామ్, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ 22వ వార్డులో అంబరాన్నింటిన భోగి సంబరాలు...



**సూర్యాపేట టౌన్, జనవరి 14 ( సూర్య సేన) :** సంక్రాంతి పండుగ వేడుకలో భాగంగా భోగి సంబరాలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో 22వ వార్డు రాజీవ్ నగర్ లో మహిళలు, చిన్నారులు ఆనందోత్సవాల మధ్య భోగభాగ్యాల భోగి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. పల్లెలు ,పట్నాలు అన్న తేడా లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా తెల్లవారుజామున భోగి మంటలో పాల్గొన్నారు. తమ వీధుల్లో ,గ్రామాల్లో భోగిమంటల కాంతులు వీరజిమ్మాయి. భోగి మంటల చుట్టూ ఉత్సవంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. నూతన సంవత్సరంలో పండుగలు భోగి తోనే మొదలవుతాయి.
ఇంటిముందు భోగి మంట వేస్తే ఇంట్లోని చెడు తొలగించుకున్నట్లు ప్రజలు నమ్ముతారు. ఆ తర్వాత తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ మహిళలు పిల్లలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి యామిని, వెన్నెల, రమ్య , నిర్మల, ఊర్మిళ, సింధు, బన్నీ కార్తీక్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ రిజర్వేషన్ల కోటా ఖరారు

**నల్గొండ / సూర్యాపేట, జనవరి 14 (సూర్య సేన) :** మున్సిపల్ ఎన్నికల సన్నాహాల్లో మరో ముందడుగు పడింది. కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో డివిజన్లు, వార్డు స్థానాలకు రిజర్వేషన్ల కోటాను ఖరారు చేస్తూ మునిసి పల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ టీకే.శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ కోటా ఖరారు చేయగా, బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా బీసీల కోటా ఖరారు చేశారు. అన్ని కేటగిరీల రిజర్వేష న్లలో మహిళలకు 50 శాతం కేటాయించారు.

మునిసిపాలిటీ
సూర్యాపేట
48 వార్డులు
ఎస్టీ మహిళ జనరల్ 02
ఎస్టి మహిళా 02
ఎస్సీ జనరల్ మహిళ 04
ఎస్సీ మహిళ 03
బీసీ మహిళ జనరల్ 07
బిసి మహిళ 06
జనరల్ 13
జనరల్ మహిళ 11

తిరుమలగిరి
15 వార్డులు
ఎస్టీ జనరల్ మహిళ 01
ఎస్సీ జనరల్ మహిళ 02
ఎస్సీ మహిళా 02
బీసీ జనరల్ మహిళ 02
బీసీ మహిళ 01
జనరల్ 05
జనరల్ మహిళ 03

కోదాడ
35 వార్డులు
ఎస్టీ జనరల్ మహిళ 01
ఎస్టి మహిళ 01
ఎస్సీ జనరల్ మహిళ 03
ఎస్సీ మహిళ 02
బీసీ జనరల్ మహిళ 05
బీసీ మహిళ 05
జనరల్ 09
మహిళ 09

నేరేడుచర్ల
15 వార్డులు
ఎస్టీ జనరల్ మహిళ 01
ఎస్సీ జనరల్ మహిళ 02
ఎస్సీ మహిళ 01
బీసీ జనరల్ మహిళ 02
బీసీ మహిళ 01
జనరల్ 05
మహిళ 03

హుజూర్నగర్
28 వార్డులు
ఎస్టీ జనరల్ మహిళ 01
ఎస్సీ జనరల్ మహిళ 02
ఎస్సీ మహిళా 02
బీసీ జనరల్ మహిళ 05
బీసీ మహిళ 04
జనరల్ 08
మహిళ 06

# మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాధ టీఎంటి యాజమాన్యం...







**మంగపేట, జనవరి 14 (సూర్య సేన) :** హైదరాబాద్ ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మత్యులు ధనుసరి అనసూయ సీతక్క ను రాధ టీఎంటి యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం లో జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్న తరుణంలో ,,మంత్రి సీతక్క సేవ కృషి పాత్ర అద్భుతమని మంత్రి కి పుష్ప గుచ్చం ఇచ్చి వారికి అభినందనలు తెలియజేశారు. రాధా టీఎంటి స్టీల్ కంపెనీ చైర్మన్ సునీల్ సరాఫ్, ఎండీ సుమన్ సరాఫ్ ఆదేశాల మేరకు గడిచిన సంవత్సరాల నుండి అమ్మ వార్ల సేవలో భాగంగా రాధ టీఎంటి ఫ్రీ మినరల్ డ్రింకింగ్ వాటర్ ప్రతి జాతరలో లక్షలాది మంది భక్తులకు అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరగబోయే మహా జాతర లో రాధ టీఎంటి కంపెనీ చైర్మన్ సునీల్ సరాఫ్, ఎండీ సుమన్ సరాఫ్ ఆదేశాల మేరకు, మంత్రి సీతక్క సూచనలు సలహాల మేరకు, ములుగు జిల్లా ఎస్పీ రామనాథ్ కేకన్ చొరవతో ,సంబధిత ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలతో ,ములుగు డీలర్ గంగిశెట్టి శ్రీనివాస్ ఆధ్యర్యంలో ఫ్రీ మినరల్ డ్రింకింగ్ వాటర్ క్యాంప్ ని ప్రారంభిస్తున్నామని కంపెనీ జనరల్ మేనేజర్ వీరేష్ కుమార్ తెలియజేశారు. ఈ యొక్క ఫ్రీ మినరల్ డ్రింకింగ్ వాటర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. రాధా టీఎంటి రైనో 600 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం కూడా రాధ టీఎంటి కంపెనీ ఫ్రీ మినరల్ డ్రింకింగ్ వాటర్ క్యాంప్ తన చేతులు మీదుగా ప్రారంభించామని ,విజయవంతం అయింది అని మంత్రి సీతక్క గుర్తుచేశారు. రాధ టీఎంటి కంపెనీ వారు చేస్తున్న సేవలు మహా అద్భుతం వారికి అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వీరేష్ కుమార్, బ్రాండింగ్ మేనేజర్ నరేష్ గౌడ్ , వరంగల్ ఇంచార్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవపురం పెరిక సంఘం అధ్యక్షుడిగా మేకల గోవర్ధన్....




**– స్వచ్ఛందంగా గ్రామ కమిటీలు వేసుకొని పెరికకుల పటిష్టతకు పాటుపడాలి : రాంబాబు**
**– నూతన కార్యవర్గాన్ని అభినందించిన జిల్లా అధ్యక్షుడు సముద్రాల రాంబాబు**

**కోదాడ/నడిగూడెం, జనవరి 14 (సూర్యసేన) :** కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలం చెన్న కేశవపురం గ్రామ పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని మేకల కృష్ణమూర్తి మామిడి తోటలో నిర్వహించిన సమావేశంలో కుల సభ్యుల తీర్మానం మేరకు గ్రామ పెరిక సంఘం అధ్యక్షుడిగా మేకల గోవర్ధన్ ను, ప్రధాన కార్యదర్శిగా దేవరగట్ల వీరశేఖర్, కోశాధికారిగా మేకల చిన్న లక్ష్మయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మేకల రమేష్‌ను, గౌరవ సలహాదారులుగా మేకల యల్లయ్య, మేకల కృష్ణయ్య (వెంకటేశ్వర్లు), దేవరగట్ల వెంకటేశ్వరావు, మేకల కృష్ణమూర్తిని ఎంపిక చేశారు. కార్యదర్శులుగా మేకల వెంకటేశ్వర్లు, బాదే వంశీ, గొల్ల సైదులు, దేవరగట్ల సతీష్, కందిబండ నరసింహారావు, మేకల రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు సముద్రాల రాంబాబు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరభావంతో ఐక్యంగా ఉండి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. చెన్న కేశవపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా పెరిక సంఘ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో తొలిసారిగా నూతన కార్యవర్గం ఏర్పడటం సంతోషకరమని అన్నారు. కులస్థులలో ఐక్యత తెచ్చేందుకు యువకుల కృషి అవసరమని తెలిపారు. నూతన అధ్యక్షుడు మేకల గోవర్ధన్ మాట్లాడుతూ బేషజాలకు పోకుండా ఐక్యతతో ముందుకు సాగి కులాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం ఏర్పాటైన విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా అధ్యక్షుడు గ్రామానికి వచ్చి అభినందించడం హర్షణీయమని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సముద్రాల రాంబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట పట్టణ అధ్యక్షుడు పత్తిపాక వేణుధర్, సహాధ్యక్షుడు యర్రంశెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్‌కుమార్, కుల పెద్దలు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రైతు ఇంట కాంతిని నింపాలి...

- మంత్రి సీతక్క సహకారం మరువలేనిది
- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి...
- రైతులకు పట్టు వస్త్రాలు పంపిణీ...
- వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.





**మంగపేట, జనవరి 14 (సూర్యసేన):** సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని ఆ దిశగా ప్రభుత్వాల సహకారం, ప్రకృతి కరుణ ఉండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు బుధవారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాసిరెడ్డీ సాంబశివరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధిలో మంత్రి శీతక్క సహకారం మరువలేనిదన్నారు సంక్రాంతి పర్వదినం వ్యవసాయ రంగానికి ప్రతీకగా రైతులు భావిస్తారని అన్నారు ఈ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా వివేక ఎ ఫ్పి ఓ , వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వికాస్ ఫర్టిలైజర్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు జరీ పట్టు వస్త్రాలను బహుకరించటం ఈ కార్యక్రమంలో తాను కుటుంబ సభ్యులతో హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సాంబశివరెడ్డి అన్నారు తమ సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సంవత్సరం ఎంపిక చేసిన తొంబై మంది రైతులకు పట్టు వస్త్రాలను బహూకరించినట్లు ఆయన తెలిపారు తమ సంఘం పరిధిలోని రైతులందరికీ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించినట్లు సాంబశివ రెడ్డి ప్రకటించారు అనంతరం సంక్రాంతి కానుక గా రైతులకు జరి పట్టు రామ్ రాజ్ పంచలు చొక్కా ల ను సాంబశివరెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కి పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి కటుకూరు శేషయ్య ధూళిపాల బాలకృష్ణ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మొయినుద్దీన్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న జిల్లా పేసా కమిటీ అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు దొడ్డ భాస్కర్ రమేష్ కృష్ణారెడ్డి పెండ్యాల హరి కృష్ణ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు చెట్టుపల్లి తిరుపతిరావు జడ్డి పూర్ణ ప్రసాద్ నేలపట్ల శేషారెడ్డి వంద మందికి పైగా స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల వెలుగులతో సంక్రాంతి శుభారంభం

**గరిడేపల్లి ప్రతినిధి, జనవరి 14 (సూర్యసేన) :** సంక్రాంతి పర్వదినానికి ముందు రోజైన భోగి పండుగను పురస్కరించుకుని బుధవారం మండలవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో భోగిమంటలు వేశారు. పాతదాన్ని విడిచిపెట్టి కొత్తదానికి స్వాగతం పలుకే సంప్రదాయానికి ప్రతీకగా భోగిమంటలు వెలిగిస్తూ సంక్రాంతికి ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రతి వీధిలో భోగిమంటలు వెలిగించగా, పెద్ద చిన్న తేడా లేకుండా మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉల్లాసంగా వేడుకలను జరుపుకున్నారు. భోగిమంటల వెలుగులతో గ్రామాలు ఆధ్యాత్మికతతో పాటు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ పర్వదినం సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటూ పండుగ వాతావరణంలో మమేకమయ్యారు. భోగి మంటలతో మండలమంతా పండుగ కళ వెల్లివిరిసింది.









## సంపాదకీయం

గురువారం, జనవరి 15, 2026

# సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది..?

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్‌లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యో గులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నా యి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నా రు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహ మాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెల లో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యా న్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది. ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు.

సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# బంగారం ధరలకు కళ్లెమెప్పుడు



దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు.బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు.అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడాది పెరిగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది.రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న

గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు,ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది.

బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది.ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

# గ్రామపంచాయతీల పునర్ వ్యవస్థీకరణ!




**గుంటూరు, జనవరి 14 (సూర్య సేన) :** రాష్ట్రంలో గ్రామపంచాయతీల వ్యవస్థలో కీలకమైన మార్పులే తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థలో పలు మార్పులకు సన్నద్ధమైనట్టు సమాచారం. పంచాయతీ కార్యదర్శుల్లో ప్రస్తుతం ఉన్న ఆరంచెల వ్యవస్థను నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు ఈ నెల పదవ తేదిన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సమగ్ర సమాచారాన్ని కూడా ఇప్పటికే ప్రభుత్వానికి చేరినట్లు సమాచారం, వచ్చే వారంలో దీనికి సంబంధించిన తుది ఉత్తర్వులు వెలువడనున్నా యని సమాచారం. నూతన వ్యవస్థలో గ్రామీణ స్థాయిలో అర్బన్ స్థాయి కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా పరిగణిస్తారు. వీటిని రూర్బన్ (రూరల్, అర్బన్ – ఆర్ అర్బన్) పంచాయతీలుగా నిర్దేశించారు. ఈ పంచాయతీల కార్యదర్శిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (ఆర్‌యుడిఒ) పిలుస్తారు. ప్రస్తుత 'ఎ' గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులను ఆర్‌యుడిఒగా నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలంటే పది వేల జనాభాపైన ఉండి మండల పరిధిలో అత్యధిక ఆదాయం కలిగి ఉండాలి. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 359 పంచాయతీలను ఇప్పటికే గుర్తించారు.

ఈ పంచాయతీల కార్యదర్శులు గెజిటెడ్ హెూదా కలిగి ఉంటారు. డిప్యూటీ ఎంపిడిఒలను కూడాఈ పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో నాలుగు స్థాయిలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. వీరితోపాటు ఆరేళ్ల క్రితం సచివాలయాల్లో ఎంపిక అయిన పంచాయతీ కార్యదర్శులను ఐదు, ఆరు కేటగిరిలో ఉంచారు. ఆరో కేటగిరి కార్యదర్శి చాలా సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌గా కంప్యూటర్‌కు సంబంధించిన అంశాల్లో వినియోగిస్తున్నారు. మొత్తం ఆరెంచల వ్యవస్థను నాలుగు అంచెలుగా మారుస్తున్నారు.

రద్దు కానున్న క్లస్టర్ విధానం: ఈ మార్పులతో ఇప్పటి వరకు ఉన్న గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు కానుంది. ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ పంచాయతీల విధానాన్ని రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ఏర్పాటు చేస్తారు. గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ విధానం కొత్తగా తీసుకొస్తున్నారు.

## ఊట్కూరు గ్రామ సర్పంచ్ ని సన్మానించిన రాజు



**నకిరేకల్ / శాలిగౌరారం, జనవరి 14 (సూర్య సేన) :** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన శీలం అనిత శంకర్ దంపతులను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు గోపా జిల్లా సహాయ కార్యదర్శి రంగు ముత్యంరాజు స్వాతి దంపతులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఊట్కూరు గ్రామంలో సర్పంచ్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయుంచి, శాలువా తొ సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ ఊట్కూరు గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఇచ్చిన అవకాశం ను సద్వినియోగం చేసుకొని గ్రామం లో ఉన్న మౌలిక సమస్యలు గుర్తించి జిల్లా మంత్రి, ఎమ్మెల్యే,, ఎంపీ, సహకారం తొ అధిక నిధులు వచ్చేలా కృషి చేసి గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలనీ కోరారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం
## పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు
## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా–డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు.




# ధనుర్మాసంలో గోదా --రంగనాయక స్వామి దివ్య కళ్యాణ వైభవం



హుజూర్‌నగర్ ప్రతినిధి, జనవరి 14 (సూర్య సేన): పరమ పవిత్రమైన ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణమండపాన్ని సుందరంగా అలంకరించగా, వేద మంత్రోచ్చారణల మధ్య దివ్య కళ్యాణం శాస్త్రోక్తంగా సాగింది. ఆలయ అర్చకులు నరగిరినాధుని రంగబట్టరాచార్యులు నెల రోజులపాటు నిర్వహించిన ధనుర్మాస వేడుకలకు ముగింపుగా, శ్రీ రంగనాధుడు ప్రసన్నమై గోదాదేవిని వివాహమాడిన పర్వాన్ని ఘనంగా నిర్వహించారు. గోదాదేవి కళ్యాణ విశేషాలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా 16 మంది దంపతులు పీటలపై కూర్చొని శ్రీ స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. కార్యక్రమంలో భాగంగా విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరం, రామానుజాష్టోత్తరములు, తిరుప్పావై సేవాకాలము, మంగళాశాసనము, పల్లకి సేవ నిర్వహించబడ్డాయి. కళ్యాణానంతరం పీటలపై కూర్చున్న దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు, భక్తులకు తీర్థ,ప్రసాద వినియోగం జరిగింది. శ్రీ స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక శోభతో నింపారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు ముడుంబ శ్రీనివాసాచార్యులు, రామకృష్ణమాచార్యులు, వెంకట రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, పట్టణ ప్రముఖులు కోటా సూర్యప్రకాశ్ రావు, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గుండా రమేశ్, కంచర్ల అమర్నాథ్ రెడ్డి, బాచిమంచి చంద్రశేఖర్, పొనుగుబాటి అశోక్, కుక్కడపు రామ్‌మోహన్ రావు, వాసుదేవరావు, కామిశెట్టి కిరణ్, యస్. బిక్షంతో పాటు ఆలయ అర్చకులు నరగిరినాధుని భాస్కరాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులను అరెస్టు చేయడం అన్యాయం

– అక్రమ అరెస్టులను ఖండించిన సూర్యాపేట జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ (హెచ్. 2843)

సూర్యాపేట, జనవరి 14 (సూర్య సేన) : ఎన్టీవీ మీడియాలో ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ఓ ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సూర్యాపేట జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్ల పోలీసులు ముందస్తు

నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడాన్ని దారుణమని సూర్యాపేట జిల్లా అడ్ హాక్ కమిటీ జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, లింగాల సాయిబాబా, తాందార్ పల్లి శ్రీనివాస్, శ్రీరాముల కృష్ణ, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్, ఒగ్గు సోమన్న, కొంగుల సతీష్ నజీర్ ఖాన్, వంగల వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతుల పంటల పండుగ సంక్రాంతి



– ఘనంగా జిల్లా వ్యాప్తంగా భోగి పండుగ సందడి

– మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట, జనవరి 14 (సూర్య సేన) : జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. మొదటి రోజు బుధవారం భోగి వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ప్రజలు భోగి మంటలు వేశారు. హరిదాసు కీర్తనలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా వివిధ దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు తమ నివాసాల్లో చిన్నారులకు భోగిపండ్లు పోసి వేడుకలు నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో భోగి వేడుకలు

రైతుల పంటల పండుగ సంక్రాంతి వేడుకల ప్రతి ఒక్కరు జరుపుకోవాలని, బోగి పండుగ సందర్బంగా సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన బోగి మంటల వేడుకలో పాల్గొని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ లు అన్నారు బుధవారం ఈ సందర్భంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడారు. పతంగులతో చిన్నారులు.. ముగ్గులతో మహిళలు మురిసే పండుగ. బోగిమంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలి. సిరి సంపదలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలి. చిన్నారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేయాలి. ప్రజలందరికీ మరోమారు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు.

కాంగ్రెస్ చెడు ఆలోచనలు భోగిమంటల్లో మాడిపోవాలి..

రెండేళ్లుగా ప్రజా వ్యతిరేకపాలన సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి పట్ల, సంక్షేమం పట్ల సోయిలేని కాంగ్రెస్, ఆ పార్టీ పాలకుల తీరు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉంది. రెండేళ్ల పాలనలో అరాచకాలు, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదు. కాంగ్రెస్ మంత్రుల చెడు ఆలోచనలు కూడా భోగిమంటల్లో కాలిపోవాలి.ఈ ఏడాది నుంచైనా మంచి పరిపాలన కొనసాగాలని ఆకాంక్షిద్దాం.



# చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



తుంగతుర్తి ప్రతినిధి / నాగారం, జనవరి 14 (సూర్య సేన) : నాగారం మండలం డి కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై ముగ్గుల పోటీలో పాల్గొనడం జరిగింది ఈ పోటీలో విజేతలుగా నిలిచినటువంటి అభ్యర్థులకు నగదు తో పాటు,బహుమతులు బహుకరించడం జరిగింది.

మొదటి విజేతగా వంగూరి శ్రీలత 3000 రూపాయలు, రెండో విజేతగా కొడారి రజిత 2000 రూపాయలు మూడో విజేతగా వడిశాల మయూరి 1000 రూపాయలు బహుమతులు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కొడారి సతీష్ సూర రామకృష్ణ భద్రబోయిన సైదులు ఆవుల కలింగం తంగేళ్లపల్లి సతీష్ గైగుళ్ల నిరంజన్ మరియు యూత్ ఉపాధ్యక్షులు నర్సింగా వాసు కాసం సన్నీ తోడుసు ఆంజనేయులు తంగేళ్లపల్లి మహేందర్ కాసం యాకస్వామి కొడారి మహేష్ బెల్లి విక్రమ్ వంగూరి గణేష్ వంగూరి సతీష్ తోడుసు మహేష్ తదితర యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గోదా రంగనాయక స్వామి కల్యాణ మహొత్సవం....



గరిడేపల్లి ప్రతినిధి, జనవరి 14 (సూర్య సేన): మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో బుధవారం గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కళ్యాణంలో భాగంగా గణపతి పూజ పుణ్యావచనం రక్షాబంధనం, సుముహూర్తం , మాంగల్య ధారణ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, బండ నర్సిరెడ్డి మాధవి, సోమేశ్వర్ పుష్ప, రామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ పూజారులు. శ్రీనివాసాచార్యులు బద్రీనాథ్ ఆచార్యులు రాజనాచార్యులు పైడిమర్రి నరసింహారావు, పోలిశెట్టి అంజయ్య, గోదాదేవి ఉత్సవ కమిటీ మహిళ సభ్యులు భక్తులు పాల్గొన్నారు








# శ్రీగోధాదేవి -- వేణుగోపాలస్వామి కల్యాణ వైభవం



**హుజూర్నగర్ ప్రతినిధి, జనవరి 14 (సూర్య సేన) :** శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీగోధాదేవి శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ దివ్య కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి. శ్రీనివాస చార్యులు, రంగా చార్యులు ముఖ్యంగా పాల్గొన్నారు. అలాగే యరగానీ రాధా నాగరాజు, యరగానీ నాగన్న గౌడ్, దేశ్ముక్ అరుణ్ కుమార్, ఈడుపుగంటి సుబ్బారావు, గూడెపూ శ్రీనివాస్, సాముల శివారెడ్డి, బిక్షం, గురవయ్య, నరసింహారావు, రామస్వామి, మట్టపల్లి, ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే మహిళా భక్తులు లక్ష్మి, పుష్పలత, సావిత్రమ్మ, విజయలక్ష్మి, స్వప్న, స్వాతిలతో పాటు ఆలయ సిబ్బంది వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్ తదితరులు ఈ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం



**- తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట కల్చరల్, జనవరి 14 (సూర్య సేన) :** సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ గోదా శ్రీనివాసుని కల్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి దంపతులు బుధవారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించిన శ్రీ గోదా శ్రీనివాసుని కల్యాణ కార్యక్రమంలో పాల్గొని, ముత్యాల తలంబ్రాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందారు







# పూర్వ విద్యార్థుల అనుబంధానికి నిదర్శనం

**నేరేడుచర్ల ప్రతినిధి, జనవరి 14 (సూర్య సేన) :** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో 2000--01 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఒక బీరువాను బహుకరించారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఈ బీరువాను అందించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసం చేసిన పాఠశాలపై కలిగిన గౌరవాభిమానాలకు ఈ అల్మారా నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహకారం ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్ట వెంకటేశ్వరరావు, ఎం. బాలు, టి. రామమూర్తి పాల్గొనగా,




పూర్వ విద్యార్థులు ఇంజమూరి నాగేశ్వరరావు, సైదులు, అక్కలదేవి నాగేంద్ర, పత్తిపాటి శ్రీను, బానోతు రవి, ఒగ్గు రవి, అనిత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయం.....

**మోతే, జనవరి 14 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలో రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయమని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని విజయం సాధించిన మహిళలకు ముఖ్య అతిథిగా

**- మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి**

హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్, ఉప సర్పంచ్ తాటికొండ సుజిట్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలూ తదితరులు పాల్గొన్నారు.




# మకర సంక్రాంతి వేడుకల్లో అయ్యప్పస్వామి ప్రత్యేక పూజలు



**గరిడేపల్లి ప్రతినిధి, జనవరి 14 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో ఉన్న శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో బుధవారం మకర సంక్రాంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, విశేష పుష్పాలంకరణ, సహస్రనామార్చన, నవ విధాహారతులు, నీరాజన మంత్రపుష్పాలు ఘనంగా జరిపారు. సాయంత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శన సమయానికి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో 18 కిలోల కర్పూరంతో మకర జ్యోతిని వెలిగించి భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించింది.

ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు, పాలక కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొనగా, ఆలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీరామయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అయ్యప్పస్వామి ఆశీస్సులు పొందారు.

## కెసిఆర్ ను తిట్టేందుకు కవిత చాలు.... మేం అవసరం లేదు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**రంగారెడ్డి, జనవరి 14 (సూర్య సేన) :** బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్, కేటీఆర్ ను విమర్శించాల్సిన అవసరం తనకు కానీ తమ కాంగ్రెస్ పార్టీకి గాని లేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు బిఆర్ఎస్ కేసీఆర్ ను తిట్టేందుకు ఆయన కుమార్తె కవిత చాలు కెసిఆర్ ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తే వాటిని చెల్లిస్తే అభివృద్ధికి కృషి చేస్తాం. బంగారు తెలంగాణ చేశామని చెప్పిన కేసీఆర్ అధికారం కోల్పోయిన ఆరు నెలల్లో పార్లమెంటు ఎన్నికలు వస్తే ఒక్క సీటు సాధించలేదు. అని ఆ పార్టీ గురించి ప్రజలు చూసుకుంటారు అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.




# ఘనంగా భోగి పండుగ...



**కోదాడ ప్రతినిధి, జనవరి 14 (సూర్యసేన) :** కోదాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో భోగి పండుగను బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధి, ప్రతి వాడలో తెల్లవారుజామునే భోగి మంటలు వెలిగించి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో పరిసరాలను అలంకరించారు. పిల్లలు, పెద్దలు కలిసి భోగి మంటల చుట్టూ చేరి పాత వస్తువులను అగ్నికి ఆహుతి చేసి, కొత్త ఆశలతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. పండుగ సందర్భంగా మహిళలు సాంప్రదాయ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేలా పాటలు, ఆటపాటలతో వాడవాడా సందడి నెలకొంది. భోగి పండుగ ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ఐక్యత మరింత పెరిగిందని స్థానికులు పేర్కొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడి ఆత్మహత్య....



**రంగారెడ్డి, జనవరి 14 (సూర్య సేన) :** ఆర్థిక ఇబ్బందులతో ఒక యువకుడు సూసైడ్ చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది జగిత్యాల జిల్లా కొడిన్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన కొత్తూరు రాహుల్ 23 ఉప్పల్ గణేష్ నగర్ లో రూములో అద్దెకు తీసుకొని ఉంటున్నాడు బోడుప్పల్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో ఉద్యోగం చేస్తున్నాడు ఆర్థిక ఇబ్బందులు భరించలేక శుక్రవారం రూములో పురుగుల మందు తాగాడని, ఆస్పత్రి లో చికిత్స పొందుతూ, ఈరోజు మృతి చెందాడని పోలీసులు తెలిపారు.




# హెచ్‌సీఎల్ ఆదాయం పెరిగినా.. లాభం తగ్గింది




**ముంబై, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** ఐటీ సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు–డిసెంబరులో రూ.4,076 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024–25 ఇదే కాల లాభం రూ.4,591 కోట్లతో పోలిస్తే ఇది 11.2% తక్కువ. కార్యకలాపాల ఆదాయం రూ.29,890 కోట్ల నుంచి 13.3% పెరిగి రూ.33,872 కోట్లకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంతో పోలిస్తే, నికర లాభం 3.7% తగ్గినా, ఆదాయం 6% పెరిగింది.'సమీక్షా త్రైమాసికంలో బలమైన ఆదాయం నమోదు కావడంతో, ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 15 బి.డాలర్లు (సుమారు రూ.1.35 లక్షల కోట్లు) అధిగమించే అవకాశం కనిపిస్తోంది. కొత్త ఆర్డర్లు 3 బి.డాలర్ల (రూ.27,000 కోట్ల) మేర లభించాయి. సాఫ్ట్‌వేర్ ఆదాయం స్థిర కరెన్సీ ప్రకారం త్రైమాసిక ప్రాతిపదికన 28.1%, వార్షిక ప్రాతిపదికన 3.1% పెరిగాయి. క్లయింట్ల ఏఐ గిరాకీకి తగ్గట్లు, మేం రూపాంతరం చెందుతున్నామ'ని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సి.విజయకుమార్ వెల్లడించారు.

సమీక్షా త్రైమాసికంలో హెచ్‌సీఎల్ టెక్ 2,852 మంది తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)ను తీసుకుంది. డిసెంబరు ఆఖరుకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,26,379కు చేరింది.ఫ్రెషర్లలో అత్యున్నత నైపుణ్యాలుంటే: ఎలైట్ ఇంజినీర్ల నియామక వ్యూహంలో భాగంగా, అధునాతన నైపుణ్యాలున్న తాజా ఉత్తీర్ణులకు వార్షికంగా రూ.18-22 లక్షల వేతనం చెల్లించేందుకు కంపెనీ సిద్ధమైంది. ప్రామాణిక ప్రారంభ స్థాయి ఉద్యోగుల వేతనాలతో పోలిస్తే ఇది 3-4 రెట్లు ఎక్కువ.విక్రయ వృద్ధి అంచనాల్లో మార్పులుహెచ్‌సీఎల్ టెక్ 2025–26 విక్రయాల్లో గరిష్ఠ వృద్ధి అంచనాను 5% నుంచి 4.5 శాతానికి కుదించినా, కనిష్ఠ వృద్ధి అంచనాను 3% నుంచి 4 శాతానికి పెంచింది. అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, విక్రయాల అంచనాల్లో వృద్ధి స్థిర కరెన్సీ ప్రాతిపదికన 4–4.5 శాతంగా ఉంచింది. సెప్టెంబరు త్రైమాసికం ఆఖర్లో ఇది 3–5 శాతంగా తెలిపింది. సేవల విభాగంలో 2025–26 విక్రయాల వృద్ధి అంచనాను 4–5% నుంచి 4.75–5.25 శాతానికి పెంచింది. డిసెంబరు త్రైమాసికంలో స్థిర కరెన్సీ వద్ద ఈ విభాగంలో ఆదాయ వృద్ధి 5 శాతంగా నమోదైంది.కంపెనీ ఆదాయ వృద్ధి అంచనాను 17–18% వద్ద మార్పు లేకుండా ఉంచింది. కొత్త లేబర్ కోడ్‌ల అమలు నేపథ్యంలో, గ్రూప్‌లోని ఉద్యోగుల ప్రయోజనాల కోసం, ఏక కాల కేటాయింపులు రూ.9,560 కోట్లు జరిపినట్లు .. ఈ ప్రభావాన్ని మినహాయిస్తూ, ఇచ్చిన ఎబిటా మార్జిన్ అంచనా ఇది. అని వివరించింది. రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.12 చొప్పున మధ్యంతర డివిడెండు చెల్లించనున్నారు.

## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే 25శాతం టారిఫ్‌లు..





**ముంబై, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా ఇప్పటికే 50శాతం సుంకాలను ఎదుర్కొంటోన్న భారత్‌కు తాజాగా మరో సవాల్ ఎదురైంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనే ఇందుక్కారణం. ఎందుకంటే ఇరాన్ ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో భారత్ ఇరాన్–భారత్ వాణిజ్యం ఇలా..టెహ్రాన్‌లోని భారత ఎంబసీ గణాంకాల ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం 1.24 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను ఇరాన్‌కు ఎగుమతి చేసింది. ఇదే సమయంలో 0.44 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను టెహ్రాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అంటే ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ దాదాపు 1.68 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.15వేల కోట్లకు పైమాటే. భారత్ నుంచి ప్రధానంగా బియ్యం, తేయాకు, చక్కెర, ఫార్మా, ఆర్గానిక్ రసాయనాలు వంటివి ఇరాన్‌కు ఎగుమతి అవుతున్నాయి. వీటిలో అత్యధికంగా సేంద్రియ రసాయనాల ఎగుమతుల విలువ 512.92 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇక, టెహ్రాన్ నుంచి మనం పెట్రోలియం ఉత్పత్తులు, ప్లాస్టిక్, పండ్లు, నట్స్ వంటి వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 311.60 బిలియన్ డాలర్ల విలువైన పిస్తా, ఇతర ఎండుఫలాలు, నట్స్ ఇరాన్ నుంచి దిగుమతి అయ్యాయి. అయితే ట్రంప్ నిర్ణయం వాణిజ్యపరంగానే గాక, భారత వ్యూహాత్మక ప్రయోజనాల పైనా ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. భారత ప్రాంతీయ అనుసంధాన ప్రణాళికలు, సరఫరా గొలుసుకు ఇరాన్‌తో కలిసి చేపడుతోన్న చాబహార్ పోర్ట్ ప్రాజెక్ట్ అత్యంత కీలకం. గతంలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలు విధించిన సమయంలో ఈ పోర్ట్‌కు కొన్ని మినహాయింపులు కల్పించింది. ఇప్పుడు తాజా టారిఫ్‌ల ప్రకటనతో ఈ ప్రాజెక్ట్ భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది. 75శాతం బాదుడు తప్పదా?రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో ఇప్పటికే భారత ఉత్పత్తులపై ట్రంప్ 50శాతం సుంకాలను (ఁతీబీఎజూ ఁజీతీతిటటబ నీని ఎనిటతిజీ) వసూలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రెండు దేశాలు ట్రేడ్ డీల్ చేసుకునేందుకు గత కొన్ని నెలలుగా చర్చలు జరుపుతున్నాయి. ఈ పరిణామాల వేళ తాజా టారిఫ్‌ల ప్రకటనతో భారత్–అమెరికా వాణిజ్యఒప్పందంపై మరోసారి సందిగ్ధత నెలకొంది.

అంతేకాదు.. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగితే.. భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు 75 శాతానికి పెరుగుతాయి. అది మన దేశంలోని పలు రంగాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. అయితే, ట్రంప్‌తాజాగా ప్రకటించిన టారిఫ్‌లు ఎంతవరకు అమల్లో ఉంటాయనే దానిపైనా స్పష్టత లేదు. ఎందుకంటే.. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు విధిస్తున్న టారిఫ్‌లకు చట్టబద్ధత ఉందా? లేదా అన్నదానిపై అగ్రరాజ్యంలోని సుప్రీంకోర్టు బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) కీలక తీర్పు వెలువరించనుంది.

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "టారిఫ్‌లకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తే అమెరికా వందల కొద్దీ బిలియన్ డాలర్లను తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మన దేశంలోకి పెట్టబడులు కూడా తగ్గుతాయి. ఇతర దేశాలు మన దగ్గరకు వచ్చి ఫ్యాక్టరీలు, ప్లాంట్లను నిర్మించరు. ఈ టారిఫ్‌లతో ఇప్పుడు అమెరికా వెలిగిపోతోంది. ఇదిలాగే కొనసాగాలి. జాతీయ భద్రతకు సంబంధించిన ఈ విషయంలో సుప్రీం తీర్పు వ్యతిరేకంగా వస్తే మాత్రం అది అమెరికాకు తీవ్ర ఇబ్బందే" అని ట్రంప్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

## డి–మార్ట్‌లో సరుకుల రేట్స్ ఎందుకు అంత తక్కువగా ఉంటాయి?




**ముంబై, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** డి మార్ట్ ప్రస్తుతం భారతదేశంలో మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత విశ్వసనీయమైన సూపర్ మార్కెట్‌లో ఒకటి. చిన్న మ్యాగీ నుండి బిస్కెట్లు, చాక్లెట్లు, ఇలా ఇంట్లోకి ఏ నిత్యావసర వస్తువుల కావాలన్నా డిమార్ట్ వెళ్లాల్సిందే.ఎందుకంటే అక్కడ ప్రతిదానిపై మన డిస్కౌంట్ లభిస్తుంది.. ఇతర మార్కెట్‌లో పోల్చుకుంటే అక్కడ తక్కువ ధరకు సరుకులు దొరుకుతాయి. ఉదాహరణకు, డి మార్ట్ రూ.149 విలువైన పాల ఉత్పత్తులను ఆఫర్ కింద రూ.99లకే పొందచ్చు. అలానే రూ. 99 ఉన్న మ్యాగీని రూ.73కి విక్రయిస్తుంది. అందుకే చాలా మంది డీమార్ట్ వెళ్లి షాపింగ్ చేస్తారు. ఈ ఆఫర్‌ల కారణంగా డీమార్ట్ ఇతర మార్కెట్‌లను వెనక్కి నూకి టాప్‌లో ఉంటుంది.తక్కువ లాభంతో ఎక్కువ అమ్మకాలుఅయితే ఇక్కడ చాలా మందికి వచ్చే డౌట్ ఏమిటంటే..తక్కువ ధరకే సరుకులు ఇవ్వడం ద్వారా డీమార్ట్‌కు నష్టాలు రావా అని.. చాలా మందికి తెలియన విషయం ఏమిటంటే.. డీ మార్ట్ అనే కంపెనీ ఎక్కువ లాభం పొందడం కంటే తక్కువ లాభంతో ఎక్కువ అమ్మకాలు చేయడంపై దృష్టి పెడుతుంది. డి మార్ట్‌లో రోజువారీ నిత్యావసర వస్తువులు ఎక్కువగా అమ్ముడవుతాయి. దీంతో స్టాక్‌ను త్వరగా అమ్మివేసి, దాని పెట్టుబడిపై త్వరగా రాబడిని పొందుతుంది.ఇక్కడ మీరు తెలుసుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, డీమార్ట్ కంపెనీ సరఫరాదారులతో వ్యవహరించే విధానం. సాధారణంగా ఇతర రిటైల్ కంపెనీలు విక్రేత బిల్లులను క్లియర్ చేయడానికి టైం తీసుకుంటారు. కానీ డీమార్ట్ మాత్రం ప్రతి నెలా బిల్స్ క్లియర్ చేస్తుంది. దీంతో తయారీ దారుకుల కూడా కాస్తా తక్కువ ధరకే డీమార్ట్‌కు వస్తువుల సరఫరా చేస్తారు. అలాగే ఒకేసారి బల్క్‌లో వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా కంపెనీకి భారీ లభిస్తుంది.ఖర్చుల విషయంలో జాగ్రత్తలుడి మార్ట్ తన ఖర్చుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. డిమార్ట్ ఎక్కువగా సొంతం స్థలంలోనే సూపర్ మార్కెట్‌లను ఏర్పాటు చేసుకుంటుంది. ఎక్కడైనా రెంట్ తీసుకోవాల్సి వాటిని దీర్ఘకాలిక లీజులకు తీసుకుంటుంది. అందుకే ఖాళీ షెటర్‌లను అద్దెకు ఇస్తుంది.తద్వారా, అద్దె ఖర్చు తగ్గుతుంది. డి మార్ట్ ఖరీదైన ఇంటీరియర్స్, భారీ ఎయిర్ కండిషనింగ్, మ్యూజిక్ సిస్టమ్స్ మొదలైన వాటిపై పెద్దగా ఖర్చు చేయదు దాని వల్ల ఆదా చేసిన డబ్బును డిస్కౌంట్ల రూపంలో కస్టమర్లకు అందిస్తుంది.డీ–మార్ట్ ఓనర్ విజన్, అనుభవండిమార్ట్ ఇంత సక్సెస్ కావడానికి మెయిన్ రీజన్.. ఈ కంపెనీ యజమాని అయిన రాధాకిషన్ దమానికి ఉన్న అనుభవం. స్టాక్ మార్కెట్లో తాను సంపాదించిన అనుభవాన్ని రిటైల్ రంగంలో ఉపయోగించుకుని అతను డీమార్ట్‌ను ఈ స్థాయికి తీసుకొచ్చారు. కేవలం ఒక్క స్టోర్‌తో ప్రారంభమైన అతని ప్రయాణం ఇప్పుడు దేశవ్యాప్తంగా వందలాది స్టోర్‌లకు చేరుకుంది. మొత్తంగా చూసుకుంటే తక్కువ ఖర్చులు, త్వరితగత చెల్లింపులు, నిత్యావసరాలపై దృష్టి పెట్టడంతో డి–మార్ట్ ప్రజలకు తక్కువ ధరలతో సరుకులను అందించగలుగుతుంది.

## రిటెయిల్ ధరలు పెరుగుతున్నాయ్...



**ఢిల్లీ :** ఆహార వస్తువుల ధరలు పెరగడంతో, 2025 డిసెంబరులో రిటెయిల్ ద్రవ్యోల్బణం మూడు నెలల గరిష్ఠమైన 1.33 శాతానికి పెరిగింది. గతేడాది అక్టోబరులో రికార్డు కనిష్ఠమైన 0.25%, నవంబరులో 0.71 శాతంగా రిటెయిల్ ద్రవ్యోల్బణం నమోదైన సంగతి విదితమే. 2024 డిసెంబరులో మాత్రం ఇది 5.22 శాతంగా ఉంది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఈ గణాంకాలను సోమవారం విడుదల చేసింది.

వినియోగదారు ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా లెక్కవేసే రిటెయిల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ లక్ష్యిత 4% కంటే దిగువనే నమోదు కావడం విశేషం. డిసెంబరులో ఆహార ద్రవ్యోల్బణం -2.71 శాతంగా నమోదైంది. వరుసగా ఏడో నెలా ఆహార ద్రవ్యోల్బణం ప్రతికూలంగానే కొనసాగింది. కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు, సుగంధ ద్రవ్యాలు, పప్పుల ధరలు పెరగడంతో, అక్టోబరు–నవంబరుతో పోలిస్తే, డిసెంబరులో ఆహార ద్రవ్యోల్బణం అధికమైంది. ద్రవ్యోల్బణం పట్టణ ప్రాంతాల్లో 2.03 శాతంగా, గ్రామీణ ప్రాంతాల్లో 0.76 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో కేరళ (9.49%), కర్ణాటక (2.99%), ఆంధ్రప్రదేశ్ (2.71%), తమిళనాడు (2.67%), జమ్మూ కశ్మీర్ (2.26%) ఉన్నాయి. అస్సాం, బిహార్, హరియాణా, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్‌లో ప్రతి ద్రవ్యోల్బణం నమోదైంది.

## టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ విడుదల...




**ముంబై, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ పాసింజర్స్ వెహికల్స్.. టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.5.59 లక్షల (ఎక్స్–షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. నేటి నుంచి (జనవరి 13) బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ సెగ్మెంట్‌లో హ్యుందాయ్ ఎక్స్‌టర్, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్.. పంచ్.ఈవీని పోలి ఉంటుంది. కొత్త పంచ్‌లో ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్‌ను రీడిజైన్ చేశారు. డీఆర్ఎల్స్‌ను కొత్తగా తీర్చిదిద్దారు. స్పోర్టియర్ బంపర్స్, సరికొత్త అల్లాయ్ డిజైన్, కొత్త ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ క్లస్టర్ ఆకట్టుకుంటాయి. ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్స్, రెయిన్ సెన్సింగ్ వైపర్స్, రేర్ వాషర్ వైపర్స్‌ను ఇచ్చారు. కొత్తగా సైంటిఫిక్, కారామెల్, బెంగాల్ రూజ్, కూర్గ్ క్లౌడ్స్ వంటి కలర్ ఆప్షన్స్‌తో పంచ్ లభిస్తుంది.ఇంటీరియర్ పరంగానూ పలు మార్పులు చేశారు. నేటి నుంచి (జనవరి 13) బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ సెగ్మెంట్‌లో హ్యుందాయ్ ఎక్స్‌టర్, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్.. పంచ్.ఈవీని పోలి ఉంటుంది. కొత్త పంచ్‌లో ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్‌ను రీడిజైన్ చేశారు.ఇందులో 26.03 సెంటిమీటర్ల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ యూనిట్, 17.8 సెంటిమీటర్ల డిజిటల్ క్లస్టర్ ఉన్నాయి. 360 డిగ్రీల సరౌండ్ వ్యూ, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఆటోడిమ్మింగ్ ఐఆర్‌వీఎం వంటివి ఉన్నాయి. అడల్ట్, చైల్డ్ సేఫ్టీ పరంగా 5 స్టార్ రేటింగ్ ఉంది. 6 ఎయిర్‌బ్యాగులు ఇచ్చారు. టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ 1.2 లీటర్ ఐటర్బో పెట్రోల్ ఇంజిన్, 1.2 లీటర్ రెవోట్రాన్ (పెట్రోల్ ఇంజిన్), సీఎన్‌జీ వంటి ఇంజిన్ ఆప్షన్లతో లభిస్తుంది. మొత్తం ఆరు వేరియంట్లు అందుబాటులో ఉంటాయి.

## విపణిలోకి బ్రిటన్ మడ్డీఫాక్స్ సైకిళ్లు




**ముంబై, జనవరి, 14 (సూర్యసేన ప్రతినిధి):** బ్రిటన్ సంస్థ మడ్డీఫాక్స్ 18 మోడళ్ల సైకిళ్లను దేశీయ విపణిలోకి విడుదల చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. రోమ్, కైలాన్ బైసైకిల్ బ్రాండ్లను కలిగి ఉన్న అనంత వెంచర్స్‌తో ఇందుకోసం ఒప్పందంపై సంతకం చేసినట్లు మడ్డీఫాక్స్ తెలిపింది. భారత్‌లో తమ ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్‌గా అనంత వెంచర్స్ ఉంటుందని పేర్కొంది. 'ఐరోపాలో ప్రాచుర్యం పొందిన తాము, భారతీయ వినియోగదార్ల అవసరాలకు తగ్గట్లు మారేందుకు సిద్ధంగా ఉన్నామ'ని మడ్డీఫాక్స్ ఆసియా పసిఫిక్ ప్రాంత ఎండీ సాహిల్ మెహ్రోత్రా వెల్లడించారు.

# అందుకే ఆ సినిమా ఒప్పుకున్నా..



జయాపజయాల సంగతి అటుంచితే.. మంచి నటిగా మాత్రం గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతికొద్ది సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నది ఈ భామ. ఈ మధ్యకాలంలో విడుదలైన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి సినిమాలు అనుకున్నంతగా ఆడకపోయినా.. జాన్వీకి మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టాయి. రీసెంట్‌గా కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఓ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది జాన్వీ. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో నటించేందుకు తానెందుకుఒప్పుకున్నానో తెలుపుతూ 'కేవలం రొమాంటిక్ పాత్రలే కాదు, ఏజానర్ సినిమాలైనాచేయగలనని నిరూపించుకోడానికే ఈ సినిమాకుసైన్ చేశాను. ఇది యాక్షన్,రివైంజ్, ఇంటెన్స్ డ్రామా. ఇందులో నాది స్ట్రాంగ్ క్యారెక్టర్. ఎనర్జీ, ఎమోషన్, మరింత బలంగా చూపించే అవకాశం ఈ పాత్రలో ఉన్నది' అని జాన్వీ తెలిపింది.

# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..!



ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది.నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసంకాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావా లన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితం లో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలింగ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన 'మద్రాస్ కేఫ్' ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆతర్వాత 'మనమ్','తొలిప్రేమ','వెంకీమామ', 'ప్రతిరోజూ పండగే', 'సర్దార్','థాంక్యూ' వంటి చిత్రాల్లోనటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా,తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పిం చుకుంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలు సుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# టాలీవుడ్ ట్రీట్స్

నవంబర్ నెల టాలీవుడ్ కి ఎంతో స్పెషల్ కాబోతుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు,రాజమౌళి సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్డేట్ గ్రాండ్ గా రివీల్ కాబోతుంది. దీని కోసం టాలీవుడ్ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు మొత్తం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్ కి అవతార్ మూవీ డైరెక్టర్ జేమ్స్ కెమరూన్ కూడా రాబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఆ రోజు ఆయన చేత టైటిల్ ని రివీల్ చేయించడమే కాకుండా, ఒక గ్లింప్స్ వీడియో ని కూడా విడుదల చేయించబోతున్నారట. దీని తర్వాత ప్రభాస్, రామ్ చరణ్ వరుసగా తమ అభిమానులకు ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'రాజా సాబ్' మూవీ షూటింగ్ లో బిజీ గా ఉన్న సంగతి తెలిసిందే. టాకీ పార్ట్ మొత్తం పూర్తి అయ్యింది కానీ, సాంగ్స్ చిత్రీకరణ మాత్రం బ్యాలన్స్ ఉండిపోయింది.ప్రస్తుతం ఆ సాంగ్స్ చిత్రీకరణ పనిలో ఉంది మూవీ టీం. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియా లో లీకై బాగా వైరల్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే ఈ సినిమాలోని మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని నవంబర్ మొదటి వారం లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు అట. ఓజీ మూవీ మ్యూజిక్ తో యూత్ ఆడియన్స్ ని ఒక ఊపు ఊపిన థమన్, ఈ చిత్రానికి కూడా సంగీతం అందించాడు. ప్రభాస్ కి మొట్టమొదటిసారి పనిచేయడంతో ది బెస్ట్ ఇచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేసాడట థమన్. మొదటి పాటతోనే సిక్సర్ ని కొట్టాలి, ఆడియన్స్ దృష్టిని ఆకర్షించాలి అనే లక్ష్యం తో ఉంది మూవీ టీం. అందుకు తగ్గట్టు గానే మొదటి పాటని డిజైన్ చేశారట. ఇందులో ప్రభాస్ డ్యాన్స్ కూడా మేజర్ హైలైట్ గా ఉండబోతుందని టాక్.మరోపక్క గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా తన అభిమానులకు స్వీట్ సర్ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం బుచ్చి బాబు తో ఆయన 'పెద్ది' అనే చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ ని అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని కూడా నవంబర్ నెలలోనే విడుదల చేయబోతున్నారట. అలా నవంబర్ లో స్టార్ హీరోల సినిమాలు విడుదల కాకపోయినా, వాళ్ళ కొత్త సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తో అభిమానులను వరుసగా ఉక్కిరిబిక్కిరి చేయబోతున్నారు. 'రాజా సాబ్' చిత్రం జనవరి 9 న విడుదల కాబోతుండగా, 'పెద్ది' చిత్రం మార్చి 26 న విడుదల కాబోతుంది.

# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ





శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా – శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవ డమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# నటి దీప్తి మన్నె పెళ్లి పీటలెక్కబోతుంది..

టెలివిజన్ ప్రపంచంలో తన అందం, అభినయం, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నటి దీప్తి మన్నె త్వరలో పెళ్లి పీటలెక్కబోతోంది. రాధమ్మ కూతురు', 'జగధాత్రి'లి సీరియల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న దీప్తి,
తన జీవితంలోని కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నట్లు స్వయంగా వెల్లడించింది. మొన్నటి వరకు కాబోయే భర్త ముఖాన్ని గోప్యంగా ఉంచిన దీప్తి, ఇప్పుడు సోషల్ మీడియాలో అతని ఫేస్ రివీల్ చేసింది. తన కాబోయే జీవిత భాగస్వామి పేరు రోహన్ అని ప్రకటించింది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ కలిసి దిగిన ఫోటోలను షేర్ చేస్తూ .. "ప్రియమైన రోహన్, నేను ఎదురు చూసిన వ్యక్తివి నువ్వే. దేవుడు ఇచ్చిన అత్యంత అందమై న బహుమతి నువ్వు. నన్ను నీ జీవిత భాగస్వామిగా ఎంచుకున్నం దుకు ధన్యవాదాలు.
నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అంటూ భావోద్వేగ పూరిత క్యాప్షన్ రాసింది. జీ టీవీ కుటుంబం సాక్షిగా ఈ హ్యాపీ న్యూస్‌ను ప్రకటించిన దీప్తికి సహ నటీనటులు, సీరియల్ టీమ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com